పూలే జయంత్యుత్సవాలు

తెలంగాణ భవన్‌లో మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు బీఆర్ఎస్ మహిళా నేతలు, వర్కింగ్ ప్రెసిడెంట్ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మన్నె కవితారెడ్డి, మహిళా నేతలు కవిత, శైలజ పాల్గొన్నారు.

మాసబ్‌ట్యాంక్‌లోని డీఎస్ఎస్ భవన్‌లో జ్యోతిరావు పూలే జయంత్యుత్సవాలు బీసీ వెల్ఫేర్ ప్రిన్సిపల్ సెక్రటరీ బుర్రా వెంకటేశం ఆధ్వర్యంలో వైభవంగా జరిగాయి.

మెడికల్ కళాశాలను రద్దు చేస్తే అగ్గి పుట్టిస్తాం

హామీలను విస్మరించి.. ప్రజావిశ్వాసం కోల్పోయిన కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పాలి

సీఎం రేవంత్ రెడ్డి ముఠా మేస్త్రీని అని చెప్పుకోవడం సిగ్గుచేటు
స్వార్థం కోసమే పార్టీని వీడుతున్నరు.. అయినా నష్టమేమి లేదు
నాడు కేసీఆర్ బిక్షతో గెలిచిన వారే.. నేడు కాంగ్రెస్, బీజేపీ అభ్యర్థులు
ఇంటింటికి తిరుగుదాం.. కాసాని జ్ఞానేశ్వర్‌ను భారీ మెజార్టీతో గెలిపిద్దాం
కందుకూరులో జరిగిన సమావేశంలో మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితారెడ్డి

కందుకూరు, ఏప్రిల్ 11 : రాష్ట్ర ప్రభుత్వం ప్రజల విశ్వాసాన్ని, నమ్మకాన్ని కోల్పోయిందని మాజీ మంత్రి ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి తెలిపారు. ప్రజాబలం ఉన్నంత వరకు ఎంత మంది పార్టీలు మారినా.. బీఆర్ఎస్ పార్టీకి నష్టం ఉండదని స్పష్టం చేశారు. కేవలం కొంత మంది స్వార్థం కోసం పార్టీని మారినంత మాత్రాన ధైర్యం కోల్పోవద్దని చెప్పారు. గురువారం కందుకూరు మండల కార్యకర్తల సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడారు. నాయకులు, కార్యకర్తలు కసిగా పని చేసి చేవేళ్ల ఎంపీగా కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్‌ను గెలిపించి కేసీఆర్‌కు కానుకగా ఇద్దామని పిలుపునిచ్చారు. సీఎం రేవంత్‌రెడ్డి స్వయంగా ముఠా మేస్త్రీని అని చెప్పుకోవడం సిగ్గుచేటని తెలిపారు. 100 రోజుల్లో హామీలను నెరవేరుస్తానని చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ఇప్పుడు హామీలను విస్మరిస్తుందని మండిపడ్డారు.

తక్షణమే ఫార్మా పరిశ్రమ, మెడికల్ కళాశాల పనులు చేపట్టాలి

కందుకూరులో గత ప్రభుత్వం మంజూరు చేసిన మెడికల్ కళాశాలను ప్రభుత్వం రద్దు చేస్తే అగ్గిపుట్టిస్తానని మాజీ మంత్రి ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి హెచ్చరించారు. రాష్ట్ర ప్రభుత్వం పూటకో మాట మాట్లాడుతున్నదని మండిపడ్డారు. గురువారం రంగారెడ్డి జిల్లా కందుకూరులో సబితారెడ్డి మాట్లాడుతూ తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్‌ను ఒప్పించి.. మెచ్చించి జిల్లా మెడికల్ కళాశాలను కందుకూరుకు తీసుకువచ్చానని.., ఆశామాషిగా కళాశాల రాలేదని చెప్పారు. ఫార్మాసిటీ, మెడికల్ కళాశాలను రద్దు చేస్తున్నట్లు సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతున్నారని, వాటిని రద్దు చేస్తే ఊరుకోమని హెచ్చరించారు. తక్షణమే ప్రభుత్వం ఫార్మాసిటీతో పాటు మెడికల్ కళాశాల ఏర్పాటుకు కృషి చేయాలని కోరారు.

బీఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్ నాయకులు

మండల పరిధిలోని సార్లరావుల పల్లి తండాకు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు సబితాఇంద్రారెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. పార్టీ బలోపేతం కోసం కృషి చేయాలని కోరారు. పార్టీలో పని చేసిన వారికి గుర్తింపు ఉంటుందని చెప్పారు. ప్రవీణ్ నాయక్, గోవర్ధన్ నాయక్‌ల ఆధ్వర్యంలో ఉపేందర్ నాయక్, దేవేంద్ నాయక్, రాజ్‌కుమార్, నరేశ్, వెంకటేశ్, రఘు బీఆర్ఎస్ పార్టీలో చేరిన వారిలో ఉన్నారు. కార్యక్రమంలో బాలునాయక్, శ్రీనివాస్, రాజీవ్, మోహన్, బాలు పాల్గొన్నారు.

మంగోలియన్ మెట్రో అభివృద్ధికి హెచ్ఎంఆర్ఎల్ గైడెన్స్

సిటీబ్యూరో, ఏప్రిల్ 11(నమస్తే తెలంగాణ) : హెచ్ఎంఆర్ఎల్ మార్గ నిర్దేశంలో మంగోలియన్ మెట్రో నిర్మించనున్నారు. మంగోలియా దేశంలో పబ్లిక్ ప్రైవేట్ పార్టనర్‌షిప్‌లో చేపట్టనున్న ప్రాజెక్టుకు హెచ్ఎంఆర్ఎల్ సలహాలను స్వీకరించనున్నారు. ఈ మేరకు మంగోలియన్ మెట్రో రైల్ ప్రాజెక్టు ప్రతినిధుల బృందం హైదరాబాద్‌కు వచ్చి, హెచ్ఎంఆర్ఎల్ ఉన్నతాధికారులతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. అడ్మినిస్ట్రేటివ్ స్టాఫ్ కాలేజీ ఆఫ్ ఇండియా(ఆస్కీ) ఆధ్వర్యంలో జరిగిన ఓరియెంటేషన్ సమావేశంలో మంగోలియన్ బృందానికి హెచ్ఎంఆర్ఎల్ ఎండీ ఎన్‌వీఎస్ రెడ్డి ప్రాజెక్టు గురించి వివరించారు. మంగోలియా దేశ రాజధాని ఉలాన్ బతార్‌లో నిర్మించనున్న మెట్రో ప్రాజెక్టు గురించి 20 మంది సీనియర్ అధికారులతో కూడిన బృందం హైదరాబాద్‌లో పర్యటించింది. బృందానికి మంగోలియా క్యాబినెట్ సెక్రటరీ సారంగేరేల్, సుబోధ్ కందముతన్ సారథ్యం వహించగా, ఆస్కీ సీనియర్ అధికారి శ్రీదేవి పాల్గొన్నారు.

ఆకట్టుకున్న బాలనాగమ్మ పద్యనాటకం

బాలనాగమ్మ నాటకంలో సన్నివేశం

బంజారాహిల్స్, ఏప్రిల్ 11: ఫిలింనగర్‌లోని రామానాయుడు కళామండపంలో పొత్తూరు వెంకట సుబ్బారావు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నాటకాలు ఆకట్టుకుంటున్నాయి. గురువారం బాలనాగమ్మ పద్యనాటకాన్ని నవక్రాంతి కల్చరల్ అసోసియేషన్ రంగస్థల నటులు ప్రదర్శించారు.

ఊపిరి ఉన్నంత వరకూ.. కేసీఆర్‌కు అండగా ఉంటా..!

తన ఊపిరి ఉన్నంత వరకు కేసీఆర్‌కు అండగా ఉంటానని మాజీ మంత్రి సబితాఇంద్రారెడ్డి చెప్పారు. గతంలో కేసీఆర్ పుణ్యమా అని ఎంపీలుగా గెలిచిన వారు నేడు బీజేపీ, కాంగ్రెస్ పార్టీల నుంచి పోటీ చేస్తున్నారని, వారికి తగిన బుద్ధి చెప్పాలని కోరారు. ఇంటింటికి వెళ్లి పదేండ్లు కేసీఆర్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరించి ఓట్లు వేపించాలని కార్యకర్తలకు చూసించారు. కాసానిని భారీ మెజార్టీతో గెలిపిస్తే.. నియోజకవర్గానికి రావాల్సిన నిధులను కోట్లాడి తీసుకు వస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ కమిషన్ మాజీ మెంబరు చిలకమర్రి నర్సింహ, మార్కెట్ మాజీ చైర్మన్ సురుసాని సురేందర్‌రెడ్డి. నియోజకవర్గం ఉపాధ్యక్షులు గంగాపురం లక్ష్మీనర్సింహరెడ్డి, ఏజీ అంజయ్య గౌడ్, కాకి దశరథ ముదిరాజ్, మండల పార్టీ అధ్యక్షుడు మన్నె జయేందర్ ముదిరాజ్, ఎలుక మేఘనాథ్‌రెడ్డి, మహిళా అధ్యక్షురాలు తాండ్ర ఇందిరమ్మ దేవేందర్. ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు సురుసాని రాజశేఖర్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ దేవరశెట్టి చంద్రశేఖర్. డైరెక్టర్లు ఆనంద్, శేఖర్‌రెడ్డి, సామ ప్రకాశ్ రెడ్డి, దేవీలాల్ నాయక్, పాండు, ఉపాధ్యక్షులు సామ మహేందర్‌రెడ్డి, దామోదర్‌గౌడ్, గయ్యని సామయ్య, మాజీ సర్పంచ్‌లు రామకృష్ణారెడ్డి, గోపాల్‌రెడ్డి, నరేందర్ గౌడ్, గోవర్ధన్‌పరంజ్యోతి, ఇందిరమ్మ, పుల్లారెడ్డి., ప్రవీణ్‌నాయక్, గోవర్ధన్, జంగయ్య, కాకి రాములు, యూత్ నాయకులు తాల్ల కార్తీక్, బొక్క దీక్షిత్‌రెడ్డి, యాదయ్య, ప్రశాంత్‌చారి, మోహన్‌రెడ్డి, శేఖర్ గుప్తా, సంజీ వరెడ్డి, వివిధ గ్రామాల మాజీ సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



పార్టీలో చేరుతున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు. కార్యకర్తలు

రంజాన్ సందర్భంగా నగర బీఆర్ఎస్ మైనార్టీ నాయకుడు షేక్ అబ్దుల్లా సొహైల్ నివాసానికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ రామారావు హాజరై సొహైల్ కుటుంబ సభ్యులతో సరదాగా గడిపారు.

జలమండలి కార్యాలయంలో..

సిటీబ్యూరో, ఏప్రిల్ 11 (నమస్తే తెలంగాణ) : ఖైరతాబాద్‌లోని జలమండలి ప్రధాన కార్యాలయంలో మహాత్మా జ్యోతిరావు పూలే చిత్రపటానికి జలమండలి ఎండీ సుదర్శన్‌రెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. సీజీఎం దశరథ్‌రెడ్డి, శ్రీధర్, వినోద్ భార్గవ, ప్రభు, జీఎంలు, జలమండలి ఇంజినీర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు రాజశేఖర్ రెడ్డి, వాటర్‌వర్క్స్ ఎంప్లాయీస్ యూనియన్ తెలంగాణ అధ్యక్షుడు రాంబాబు యాదవ్, జలమండలి బీసీ ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు రామరాజు, ప్రధాన కార్యదర్శి సాయికిరణ్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో..

సిటీబ్యూరో, ఏప్రిల్ 11 (నమస్తే తెలంగాణ) : జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో మహాత్మ జ్యోతిరావు పూలే చిత్రపటానికి అడిషనర్ కమిషనర్లు శ్రీవాస్తవ, నళిని పద్మావతి, యాదగిరి రావు, ఎంటమాలజి చీఫ్ డాక్టర్ రాంబాబు, ఓఎస్‌డీ వేణుగోపాల్ పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.

పూలే జీవితం స్ఫూర్తిదాయకం

శాసన మండలి డిప్యూటీ చైర్మన్ డాక్టర్ బండా ప్రకాశ్

హైదర్‌గూడలోని పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న బండా ప్రకాశ్ ముదిరాజ్

హిమాయత్‌నగర్, ఏప్రిల్ 11 : బహుజనుల హక్కుల పోరాట యోధుడు మహాత్మ జ్యోతిరావు పూలే జీవితం స్ఫూర్తిదాయకమని తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు, శాసన మండలి డిప్యూటీ చైర్మన్ డాక్టర్ బండా ప్రకాశ్ ముదిరాజ్ అన్నారు. పూలే జయంతి సందర్భంగా గురువారం హైదర్‌గూడలో ఆయన చిత్రపటానికి పలువురు పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మహాసభ అధ్యాయన వేదిక చైర్మన్ ప్రొఫెసర్ నీలా రాములు, రాష్ట్ర ఉపాధ్యక్షుడు బల్ల సత్తయ్య, మహిళా విభాగం రాష్ట్ర అధ్యక్షురాలు మందుల వరలక్ష్మి, న్యాయవాదులు డీఎల్ పాండు, ఎంసీ చంద్ర శేఖర్, నాయకులు కనకయ్య, శ్రీరాములు, సురేశ్, శ్రీశైలం, రమేశ్, తదితరులు పాల్గొన్నారు.

సింపోజియంలో హోమియో విద్యార్థులు

సింపోజియంలో వైద్య విద్యార్థులు, ప్రొఫెసర్ గిడుగు శ్రీనివాసులు.

రామంతాపూర్, ఏప్రిల్ 11 : ఢిల్లీలో జరిగిన ప్రపంచ హోమియో దినోత్సవ కార్యక్రమంలో ప్రొఫెసర్ డాక్టర్ గిడుగు శ్రీనివాసులు, రామంతాపూర్ ప్రభుత్వ వైద్య విద్యార్థులు డాక్టర్లు శ్రావ్యశ్రీ, సిద్ధివినాయక, త్రిలోక్య, చిన్మయి, పావని, గునిత్, ప్రీతి మెఘన తదితరులు పాల్గొన్నారు.

14న 'వసంతోత్సవం'

చిక్కడపల్లి, ఏప్రిల్ 11 : నవ్య సాహితీ, నవ్యనాటక సమితి సంయుక్త ఆధ్వర్యంలో 14న శ్రీ క్రోధినామ ఉగాది సందర్భంగా వసంతోత్సవం పేరిట సాహిత్య కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు సమితి అధ్యక్షుడు వేమరాజు విజయ్‌కుమార్, సమనవ్యక, సుధామాల తెలిపారు. చిక్కడపల్లిలో ఏర్పాటు చేసిన సమావేశంలో వాల్ పోస్టర్‌ను రాష్ట్ర ఖజానా, లెక్కల శాఖ డిప్యూటీ డైరెక్టర్ జి.వసుంధర ఆవిష్కరించారు.

కాల్ ఆఫ్ ది వైల్డ్ పుస్తకావిష్కరణ

ఖైరతాబాద్, ఏప్రిల్ 11 : కెన్యాలోని మసై మరాలో తమ ప్రయాణ అనుభవాలను రంగరించి.. అక్కడి ప్రకృతి, వృక్ష, జంతుజాతుల విశేషాలను వివరిస్తూ రిటైర్డ్ ఉపాధ్యాయులు డాక్టర్ సీతా కంభంపాటి, డాక్టర్ శ్రీనివాస రావు సోమంచి రచించి, రూపకల్పన చేసిన 'కాల్ ఆఫ్ ది వైల్డ్' పుస్తకాన్ని సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో గురువారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సంపాదకులు కె.శ్రీనివాస్, ఫొటోగ్రఫీ అకాడమీ ఆఫ్ ఇండియా చైర్మన్ టి.శ్రీనివాస్ రెడ్డి, ఫిల్మ్‌మేకర్, జర్నలిస్టు సి.వనజ, వీక్షణం ఎడిటర్ ఎన్.వేణుగోపాల్, తదితరులు పాల్గొన్నారు.

బీఎఫ్ఐతో జతకట్టిన ఏఐసీ

సిటీబ్యూరో, ఏప్రిల్ 11(నమస్తే తెలంగాణ) : బయోసైన్స్ రంగంలో యువ పారిశ్రామిక వేత్తలను ప్రోత్సహించేలా సీసీఎంబీలోని అటల్ ఇంక్యుబేషన్ సెంటర్ మరో ముందడుగు వేసింది. లైఫ్ సైన్సెస్‌లో స్టార్టప్, పరిశోధనలను ప్రోత్సహించే బ్లాక్ చైన్ ఫర్ ఇంపాక్ట్(బీఎఫ్ఐ) అటల్ ఇంక్యుబేషన్ సెంటర్ (ఏఐసీ)తో కలిసింది. గురువారం జరిగిన ఈ ఒప్పందం ద్వారా ఏఐసీ పరిశోధనలు, వినూత్న ఆవిష్కరణలకు 1.5లక్షల డాలర్లను బీఎఫ్ఐ కేటాయించనుందని ఏఐసీ సీఈవో డా.ఎన్ మధుసూదన రావు తెలిపారు. సీసీఎంబీ-ఏఐసీలో జరిగిన సమావేశంలో బీఎఫ్ఐ సీఈవో డా.గౌరవ్ సింగ్, ప్రతినిధులు పాల్గొన్నారు.

ఎస్సీ సబ్ ప్లాన్ నిధులను దారిమళ్లించొద్దు

దళిత క్రిస్టియన్ దండోరా జాతీయ కన్వీనర్ ప్రొఫెసర్ గాలి వినోద్ కుమార్

హైదర్‌గూడలోని ఎన్ఎస్ఎస్‌లో యాప్‌ను ఆవిష్కరిస్తున్న గాలి వినోద్‌కుమార్

హిమాయత్‌నగర్, ఏప్రిల్ 11 : దళితుల అభ్యున్నతి, సామాజిక వికాసం, ఆర్థికంగా వారు నిలదొక్కుకునేందుకు ప్రభుత్వం కేటాయించే ఎస్సీ సబ్‌ప్లాన్ నిధులు దారి మళ్లించకుండా వారి సంక్షేమం కోసమే ఖర్చు చేయాలని దళిత క్రిస్టియన్ దండోరా జాతీయ కన్వీనర్ ప్రొఫెసర్ గాలి వినోద్‌కుమార్, విశ్వజన కళా మండలి జాతీయ అధ్యక్షుడు మాస్టార్జీ ప్రభుత్వాన్ని కోరారు. ప్రపంచంలోని దళితులు సకల రంగాల్లో వికాసం కోసం జై భీమ్ గ్లోబల్ కమ్యూనిటీ నెట్ వర్క్ యాప్‌ను గురువారం హైదర్‌గూడలోని ఎన్ఎస్ఎస్‌లో వారు ఆవిష్కరించారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని ఈ నెల 20 వరకు సబ్ ప్లాన్ విధి విధానాలపై వ్యాస రచన పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. పదో తరగతి నుంచి పీజీ చదివే దళిత విద్యార్థులు వ్యాస రచనలు రాసి 9912043013 నంబర్‌కు వాట్సాప్ పంపించాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో యాప్ వ్యవస్థాపకుడు రమేశ్, మిక్కి రాష్ట్ర అధ్యక్షుడు విప్లవ్‌గాంధీ, న్యాయవాది ప్రవీణ్ కుమార్, అరుంధతీయ బంధు సేవా మండలి నగర ప్రధాన కార్యదర్శి పవన్‌కుమార్, సహాయ కార్యదర్శి జేవీ ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

డాక్టర్ ఏఎస్‌రావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన ఈసీఐఎల్ సీఎండీ అనురాగ్ కుమార్, తదితరులు

ఘనంగా ఈసీఐఎల్ అవర్భావ దినోత్సవం

చర్లపల్లి, ఏప్రిల్ 11 : కేంద్ర ప్రభుత్వ సంస్థ ఈసీఐఎల్ పరిశ్రమ అవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. పరిశ్రమ అవరణలోని పరిశ్రమ వ్యవస్థాపకుడు డాక్టర్ ఏఎస్‌రావు విగ్రహానికి ఈసీఐఎల్ చైర్మన్, ఎండీ అనురాగ్ కుమార్, డైరెక్టర్ డాక్టర్ అనీష్‌శ్ కుమార్ శర్మ, డైరెక్టర్ ఫైనాన్స్ రాజేంద్రకుమార్ పరాక్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు లక్ష్మణ్, నర్సింగ్ రావు, భాస్కర్‌రెడ్డి, ఈసీఓఏ అధికారులు, ఈసీఎంఎస్ యూనియన్ నాయకులతో పాటు వివిధ విభాగాల అధికారులు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

పూలే విగ్రహం అసెంబ్లీలో పెట్టకుంటే.. ప్రభుత్వానికి గుణపాఠం చెబుతాం

జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పిస్తున్న శివశంకర్, దత్తాత్రేయ తదితరులు

ఖైరతాబాద్, ఏప్రిల్ 11 : మహాత్మా జ్యోతిబా పూలే విగ్రహాన్ని అసెంబ్లీ ఆవరణ పెడుతారా..? లేదా.? ప్రభుత్వం స్పష్టమైన ప్రకటన చేయాలని యునైటెడ్ పూలే ఫ్రంట్ డిమాండ్ చేసింది. మహాత్మా జ్యోతిబాపూలే జయంతి కార్యక్రమాన్ని యూపీఎఫ్ ఆధ్వర్యంలో సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి యునైటెడ్ పూలే ఫ్రంట్ కో కన్వీనర్ బోల్ల శివశంకర్, విద్యార్థి విభాగం కన్వీనర్ డాక్టర్ ఎల్చల దత్తాత్రేయ, గ్రేటర్ హైదరాబాద్ నాయకులు ఆలకంట్ల హరి, సత్యవతి, జాగృతి నాయకులు నర్సన్న, నరేశ్ యాదవ్‌తో కలిసి పూల మాలల వేసి ఘన నివాళులర్పించారు. మహనీయుడి విగ్రహాన్ని తెలంగాణ అసెంబ్లీలో పెట్టాలని డిమాండ్ చేస్తూ.. ప్రభుత్వానికి అనేక విజ్ఞప్తులు సమర్పించినా చలనం లేదని, పూలేను విస్మరించడమంటే బహుజనులను విస్మరించినట్లేనని అన్నారు. ఈ సమావేశంలో యూపీఎఫ్ నాయకులు గీతా గౌడ్, లింగం, నరేందర్, జంగయ్య, మురళీ, సంతోష్, తదితరులు పాల్గొన్నారు.